# సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్, శేరి లింగంపల్లి.

## 34 వ సర్వసభ్యసమావేశంలో చర్చలు, ప్రతిపాదనలు, ఆమోదించిన తీర్మానాలు (మినట్స్)

34వ సర్వసభ్య సమావేశం జూన్ 9వ తేదీ 2025 న సాయంత్రం 5 గంటలకు సీనియర్ సిటిజన్ మీటింగ్ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో చర్చించిన అంశాలు, ప్రతిపాదనలు, తీర్మానాలు క్రింద ఇవ్వబడ్డాయి.

1. సంయుక్త కార్యదర్శి పాండురంగయ్య గారు, అధ్యక్షులు జయంత్ కుమార్ గారిని, ఉపాధ్యక్షులు కాశీ విశ్వనాథం గారిని, కోశాధికారి వేణుమోహన రావ్ గారిని, కార్యవర్గ సభ్యులు సి. హెచ్. లక్ష్మణ్ గారిని, కె. కె. శర్మ గారిని, జి. వెంకటేశ్వర్ రావు గారిని, బి. చంద్రశేఖర్ గారిని వేదికపైకి ఆహ్వానించడంతో సభ ప్రారంభం అయ్యింది.
2. సమావేశానికి విచ్చేసిన సభ్యులందరినీ అధ్యక్షులు స్వాగతించారు.
3. నూతనంగా సభ్యత్వం తీసుకున్న టి. దేవేందర్ రెడ్డి గారిని, పాలకుర్తి శ్యాం కుమార్ గారిని, తంగిరాల సీతారామారావు గారిని అధ్యక్షులు సభ్యులందరి తరఫున అసోసియేషన్ లోకి సాదరంగా ఆహ్వానించారు. శ్యాం కుమార్ గారు స్వపరిచయం చేసుకున్నారు.
4. మాజీకార్యవర్గ సభ్యులైన యస్. సీతారామాంజనేయులు గారు తేదీ జూన్ 15వ తేదీ 2025 న పరమ పదించినందున వారి ఆత్మకు శాంతి కలగాలని రెండు నిముషాలపాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. డా. జయంత్ కుమార్ గారు, కె. పాండురంగయ్య గారు ఆంజనేయులు గారితో గల అనుభవాలను పంచుకున్నారు.
5. జూన్ నెలలో జన్మదినం ఉన్న కె. బుచ్చిరెడ్డి గారిని, పి. సత్యనారాయణ మూర్తి గారిని, నోముల వీరేశం గారిని, జి. వెంకటేశ్వర్ రావు గారిని, బద్రి వెంకట్రాములు గారిని, సి. హెచ్. వాసుదేవ్ రెడ్డి గారిని, యం. ఆనంద్ ప్రసాద్ గారిని కార్యవర్గ సభ్యులు లక్ష్మన్ గారి సౌజన్యంతో శాలువలతో సన్మానించారు. ఆ రోజు అనుపస్థితులైన ఇ. దామోదర్ రావు గారికి, యు. ప్రభాకర్ రాజు గారికి, బి. జనార్ధనం గారికి, ఇ. రవీందర్ రావు గారికి, వై. యోగానంద్ రెడ్డి గారికి, బ్రిజ్ గోపాల్ రాథి గారికి, యం. నారాయణ గారికి, బి. భీంరావు గారికి, అంచె శ్రీనివాస్ రావు గారికి, ఆర్. సుబ్రహ్మణ్యం గారికి వారి పరోక్షంలో సభ్యులందరూ తమ కరతాళ ధ్వనులతో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆనంద్ ప్రసాద్ గారి సౌజన్యంతో ఉపస్థితులైన సభ్యులందరికీ చిరు ఉపహారం అందజేయబడింది.
6. చిట్టీ మూడవ సీరీస్ ద్వారా సంఘానికి 1,20,000 రూపాయలు అందజేసి సంఘాన్ని ఋణ రహితం చేసినందున ఆ చిట్టీలో పాల్గొన్న ప్రతి సభ్యుడికి అధ్యక్షులు సభ్యులందరి తరఫున కృతజ్ఞతాపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

7. ఇన్వర్టర్ దాతలైన పి. సత్యనారాయణ మూర్తి గారికి, యం. ఆనంద్ ప్రసాద్ గారికి, డి. సుధాకర్ గారికి అధ్యక్షులు సభ్యులందరి తరఫున ధన్యవాదాలు తెలియజేశారు.

8. రెండవ సిరీస్ చివరివరకు సహనం వహించిన వి. యాదయ్య గారిని అభినందిస్తూ వారికి అధ్యక్షుల చేతులమీదుగా అక్షరాల యాభైవేల రూపాయలు అందజేయబడ్డాయి.

9. చిట్టీ మూడవ సిరీస్ రెండవ నెల లాటరీని కె. పాండురంగయ్య గారు మరియు జి. వెంకటేశ్వర్ రావుగారు సంయుక్తంగా నిర్వహించారు. ఇందులో వి. యాదయ్య గారు విజయులయ్యారు.

10. ఆర్థిక కార్యదర్శి, కోశాధికారి అయిన వి. వేణు మోహన రావు గారు ఇటీవలి ఆర్థిక లావాదేవీల గురించి వివరిస్తూ, చిట్టీ 3వ సిరీస్ ద్వారా వచ్చిన 1,20,000 రూపాయలను కార్పస్ ఫండ్ క్రింద జమ చేసుకొని, గత సమావేశంలో నిర్ణయించిన ప్రకారం అందులోనుండి 60,000 రూపాయలను అప్పు క్రింద చెల్లించి, మన అసోసియేషన్ ను ఋణ రహితం చేసినందుకు ఈ చిట్టీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

11. అసోసియేషన్ కు చేసే చెల్లింపుల కోసం ఏర్పాటు చేసిన క్యు.ఆర్. కోడ్ గురించిన వివరాలను తెలియజేశారు. ఈ క్యు.ఆర్. కోడ్ ను స్కాన్ చేసి రోజుకు ఒక లక్ష వరకు చెల్లించవచ్చు. అదే క్యు.ఆర్. కోడ్ ను గ్యాలరీలో సేవ్ చేసుకొని గ్యాలరీలోని ఇమేజ్ ను ఉపయోగించి రోజుకు రెండు వేల వరకు మాత్రమే చెల్లించవచ్చు. మీ దగ్గర ఉన్న ఆ క్యు.ఆర్. కోడ్ ఇమేజ్ ను మీ స్నేహితుడికి పంపించి, స్నేహితుడి ఫోన్ లో ఆ ఇమేజ్ ను డిస్ప్లే చేసి దానిని స్కాన్ చేస్తే కూడా ఒక లక్ష వరకు పంపించవచ్చు. కల్నల్ పి. సత్యనారాయణ మూర్తి గారు క్యు.ఆర్. కోడ్ ను స్కాన్ చేసి పదివేల రూపాయలు చెల్లిస్తూ క్యు.ఆర్. కోడ్ ను ఆవిష్కరించారు.

12. డాక్టర్ గారి సలహాలు కార్యక్రమంలో వృద్ధులలో ఆరోగ్య సమస్యల గురించి డా. మాణిక్ ప్రభు గారు వివరించారు.

13. అధ్యక్షుని అనుమతితో ఇతర అంశాలు లో భాగంగా ఆనంద్ ప్రసాద్ గారు మెడికల్ క్యాంపు నిర్వాహణ గురించిన అంశం లేవనెత్తారు. దానికి సమాధానంగా అధ్యక్షులు మరియు డా. మాణిక్ ప్రభు గారు ఈ మధ్యే దానిని గురించిన చర్చ జరిగింది, త్వరలోనే పునః ప్రారంభిస్తామన్నారు.

14. అధ్యక్షులు తన తుది పలుకులలో సభ్యులను ఉద్దేశించి అసోసియేషన్ ఔన్నత్యాన్ని కాపాడుకొనడానికి, సభ్యుల మధ్య సౌహార్ద్రతతో నాలుగు కాలాలపాటు చక్కగా కొనసాగడానికి కొన్ని సూచనలు చేశారు.

"ఇంటర్నెట్ లో మన అసోసియేషన్, వెబ్ సైట్ ద్వారా మనం చేపట్టిన కార్యక్రమాల గురించి చదివి ప్రత్యక్షంగా చూడాలన్న కుతూహలంతో, రెండు సీనియర్ సిటిజన్ సంఘాలు మన కార్యాలయాన్ని దర్శించడం జరిగింది. మనం నిర్మించుకున్న భవనాన్ని, కార్యక్రమాలు నిర్వహించే విధానాన్ని చూసి ప్రశంసించకుండా ఉండలేకపోయ్యారు. ఇక ముందు మన కార్యక్రమాల నిర్వాహణలో మన

సలహాలు తీసుకుంటామని చెప్పారు. ఇది బాహ్యప్రపంచంలో మనకు ఉన్న గుడ్ విల్. రాజకీయ నాయకులవద్ద కానీ, కాలనీవాసుల వద్ద గానీ సీనియర్ సిటిజన్ల పట్ల ఒక గౌరవనీయమైన స్థానం ఉంది. ఇది అందరికీ తెలిసిన విశయమే. ఈ గౌరవానికి భంగం కలగకుండా అలాగే కాపాడుకుందాం.

మనమూ మనుషులమే. మనుషులన్నాక అభిప్రాయ భేదాలు, మనస్పర్థలు సహజం. ఈ 70 ఏళ్ళ వయసులో వాటన్నింటినీ అధిగమిద్దాం. ఇప్పటివరకు ఏవైనా విభేదాలుంటే మరిచిపోదాం. ఎవరైనా పొరపాటుగా మాట్లాడితే క్షమించేద్దాం. క్షమించడం చేతగానితనం కాదు. అది మన ఔన్నత్యాన్ని చాటుతుంది. 'ఇగో' లకు వెళ్ళొద్దు. ఒక్క అడుగు వెనక్కివేస్తే మనం ఓడిపోయినట్లు కాదు, ఎదుటివారి అభిప్రాయాన్ని గౌరవించినట్లు.

వేదాలు ఎన్ని వేల సంవత్సరాలక్రితం ఎవరు రాశారో కూడా తెలియదు. కాని ఈ రోజు వరకు వాటి పవిత్రతను కోల్పోలేదు. భవిష్యత్తులో కోల్పోవుకూడా. అంతేకాదు, ఎన్నో సందిగ్ధ సందర్భాలలో, దిక్కుతోచని సమస్యలెదురైనప్పుడు దిశానిర్దేశం చేస్తున్నాయి. మన మార్గాన్ని సుగమం చేస్తున్నాయి. అలాగే, ఈ భవనం ఎవరి కృషివల్ల నిర్మితమైంది అన్నది కూడా అప్రస్తుతం. కాని, ఇది ఎందరికి వేదికగా నిలిచింది? ఎంత మంది సేదదీరడానికి నీడనిచ్చింది? ఎన్ని ఉపయుక్త కార్యక్రమాలను ఎలాంటి ఒడిదుడుకులు, అవాంతరాలు, మనస్పర్థలు, పరస్పర నిందారోపణలు లేకుండా విశాల దృక్పథంతో, పరస్పరం గౌరవించుకుంటూ, అందరం కలిసి ఒకే కుటుంబంలోని సభ్యుల్లా మసలుకుందాం.

15. నాతో కొంతమంది సభ్యులు అన్నారు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ లో జాలీ ఫ్రెండ్స్ ఒక గ్రూప్ అని. జాలీ ఫ్రెండ్స్ గ్రూప్ కు సీనియర్ సిటిజన్ అసోసియేషన్ కు సంబంధమే లేదు. ఎందుకంటే, నిర్వచనం ప్రకారం, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ లో సభ్యులందరూ 60 సంవత్సరాల వయస్సు దాటిన వారే. కాని జాలీ ఫ్రెండ్స్ అంటే వయస్సుతో సంబంధం లేదు 30, 40, 50 సంవత్సరాలవారు ఎవరైనా ఆ గ్రూప్ లో ఉండొచ్చు. కేవలం సరదాగా గడపడానికి మాత్రమే ఏర్పడింది ఆ గ్రూప్. కేవలం కొందరు సభ్యులు మాత్రమే అందులో ఉన్నారు. అందువల్ల సీనియర్ సిటిజన్ అసోసియేషన్ లో జాలీ ఫ్రెండ్స్ ఒక గ్రూప్ అని నేను భావించడం లేదు. ఈ సమస్య పరిష్కారానికి ఆయా ఫొటోల క్రింద జాలీ ఫ్రెండ్స్ ట్యాగ్ బదులుగా సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ట్యాగ్ పెడితే సమస్యలన్నీ పరిష్కరించబడతాయి. సమూహంలో ఏదైనా మెసేజ్ పెట్టేముందు నలుగురికి ఉపయోగపడుతుందాలేదా అని బాధ్యతాయుతంగా ఒకసారి ఆలోచించి ఫార్వర్డ్ చెయ్యండి. ఎవరైనా పొరపాటున మెసేజ్ పెట్టినా అలాంటి మెసేజ్ లను పట్టించుకోకండి.

16. కె. పాండురంగయ్య గారి ధన్యవాద సమర్పణతో సమావేశం ముగిసింది.